



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 144 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా ఆదివారం 5 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 144 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, SUN 5 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఆయనకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి

- కేంద్ర మంత్రి కుమారస్వామికి అండగా ఉండాలని లోకేశ్ పిలుపు
- విశాఖ ఉక్కును కాపాడింది ఆయనేనని ప్రశంస
- కర్ణాటకలో సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏపీ మంత్రి
- రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతోనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశా ఖ మంత్రి హెచ్.డి. కుమార స్వామికి మనమందరం అండగా నిలవాలని ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కుమారస్వామి కాపాడారని, ఆయన కేంద్ర మంత్రిగా ఉండటం మన అదృష్టమని లోకేశ్ అన్నారు. కుమారస్వామికి

మిగతా 2లో



## అమరావతి పనుల్లో వేగం పెంచండి..
# గడువులో రాజీ లేదు

- రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష
- రూ.57,821 కోట్లతో పనులు... వేగం పెంచాలని అధికారులకు సీఎం ఆదేశం
- గడువు విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- ఇది కాంట్రాక్ట్ కాదు, చరిత్రలో భాగస్వామ్యం అవుతున్నారన్న సీఎం
- మానవ వనరులను పెంచుకోవాలని నిర్మాణ సంస్థలకు కీలక సూచన

**పెన్ పవర్ డెస్క్:**అమరావతి రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం రాజధాని నిర్మాణ పనులపై మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో ఉన్న రూ.57,821 కోట్ల విలువైన పనుల పురోగతిని ముఖ్యమంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మౌలిక వసతులతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణంపై చర్చించారు. గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన పనులను తిరిగి ప్రారంభించే క్రమంలో ఎదురైన సవాళ్లను, పెరిగిన

మిగతా 2లో



## అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం...
### బెంగాల్‌లో పోలీసు అధికారుల సస్పెన్షన్

- నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసిన ఈసీ
- రెండు రోజుల క్రితం అమిత్ షా రోడ్ షోలో ఉద్రిక్తత
- బీజేపీ ఫిర్యాదు నేపథ్యంలో చర్యలు తీసుకున్న ఈసీ

మిగతా 2లో



## ఆ సినిమాలపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

- కేరళలో ఎన్నికల ప్రచారం
- ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ప్రధాని మోదీ
- సినిమాలపై కూడా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపణ
- 'ది కేరళ స్టోరీ', 'కశ్మీర్ ఫైల్స్', 'ధురంధర్' చిత్రాల ప్రస్తావన
- సీఏఏ, యూసీసీలపై కూడా అబద్ధాలు వ్యాప్తి చేశారని విమర్శ

మిగతా 2లో

## వైసీపీ దృష్టిలో అమరావతి శాసన రాజధాని మాత్రమే



- అమరావతిపై వైసీపీ వైఖరిని స్పష్టం చేసిన బొత్స
- అమరావతి కోసం రూ. 1.10 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్న
- అమరావతిని వేగంగా పూర్తి చేయకపోతే ప్రత్యామ్నాయాల గురించి ఆలోచిస్తామని హెచ్చరిక

మిగతా 2లో

# గీత దాటితే సస్పెన్షన్ తప్పదు

### ఎమ్మెల్యే అరవిందబాబుపై చంద్రబాబు సీరియస్

- పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో అరవిందబాబు రచ్చ
- తాను సిఫారసు చేసిన వ్యక్తిని జిల్లా పోలీస్ సెల్ న్యాయ సలహాదారుగా ఎందుకు ఆమోదించలేదని ప్రశ్న
- ఎస్పీ వివరణ ఇచ్చినా తగ్గని అరవిందబాబు
- క్రమశిక్షణ ఉల్లంఘిస్తే సస్పెండ్ చేస్తానన్న చంద్రబాబు

**పెన్ పవర్ డెస్క్:**పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యవహారశైలిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే... నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు పల్నాడు ఎస్పీ కార్యాలయంలో దాదాపు 10 గంటల పాటు బైఠాయించడం వివాదానికి కేంద్రబిందువైంది. జిల్లా పోలీస్ సెల్ న్యాయ సలహాదారుగా తాను సిఫారసు చేసిన రామినేని ప్రసాద్ పేరును ఎందుకు ఆమోదించలేదని ఎస్పీ బి.కృష్ణారావును అరవిందబాబు నిలదీశారు. ఎస్పీ వివరణ ఇచ్చినా వినకుండా, నియామక ఉత్తర్వుల కాపీ చేతికి వచ్చేవరకు కదిలేది లేదని ఎస్పీ ఛాంబర్‌లోనే కూర్చున్నారు.

మిగతా 2లో





### అమరావతి అంటే అప్పు కాదు...
## 5 కోట్ల ఆంధ్రులకు అక్షయపాత్ర

- భూకబ్జాలు, అవినీతికి వైసీపీనే బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శ
- రాజధానిపై వైసీపీ నేతలు గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపణ
- రుషికొండ, అమరావతి నిర్మాణ ఖర్చులపై చర్చకు రావాలని సవాల్
- పార్లమెంట్ చట్టంతో అమరావతికి సంపూర్ణ చట్టబద్ధత లభించిందని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**అమరావతి రాజధాని అప్పుల కుప్ప కాదని, అది 5 కోట్ల ఆంధ్రులకు అక్షయపాత్ర అని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. భూక బ్జాలు, అవినీతికి వైసీపీనే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని

మిగతా 2లో

## బీఆర్ నాయుడిని తొలగించాలని రోజా, భూమన డిమాండ్

- టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు
- ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అపశ్రుతులు జరుగుతున్నాయన్న భూమన
- నాయుడుపై చర్యలు తీసుకోకపోవడం చంద్రబాబు చేతగానితనమన్న రోజా
- లడ్డూ విషయంలో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలని సిట్ నివేదికలో తేలిందని వ్యాఖ్య

మిగతా 2లో



## ప్రళయం విరుచుకుపడడానికి 48 గంటలే మిగిలి ఉంది
### ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం

- హర్మూజ్ జలసంధిని మూసివేయవద్దని ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- 48 గంటల్లో నరకం చూపిస్తామని, 20 రెట్ల బలంతో దాడి చేస్తామని స్పష్టీకరణ
- ప్రపంచ చమురు సరఫరాపై ప్రభావంతో పెరుగుతున్న గ్యాస్ ధరలు
- అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో తాజా పరిణామాలు



**పెన్ పవర్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు అత్యంత తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని మూసివేసే ప్రయత్నం చేస్తే కేవలం 48 గంటల్లో ప్రళయం తప్పదని, నరకం చూపిస్తామని అల్టిమేటం ఇచ్చారు. ఈ మేరకు ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు.ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి ద్వారా సరఫరాను అడ్డుకుంటే, అమెరికా 20 రెట్లు ఎక్కువ బలంతో ప్రతిదాడి చేస్తుందని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న తరుణంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇప్పటికే ఇరాన్ చర్యల

మిగతా 2లో

# ఇరాన్‌పై ఆగని దాడులు..
## శాశ్వత పరిష్కారం కావాలన్న అబ్బాస్ అరాఘ్చీ

- యుద్ధానికి శాశ్వత ముగింపు కావాలన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- చర్చలకు నిరాకరించినట్టు వస్తున్న వార్తలను ఖండన
- టెహ్రాన్‌లోని కీలక సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు
- ఇరాన్ పెట్రోకెమికల్ కంపెనీలపై దాడిలో పలువురికి గాయాలు
- రెండు అమెరికా యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**అమెరికాతో చర్చలకు ఇరాన్ నిరాకరించిందంటూ వస్తున్న వార్తలను ఆ దేశం ఖండించింది. చర్చలకు తాము ఎప్పుడూ సిద్ధమేనని, అయితే తమపై బలవంతంగా రుద్దిన ఈ యుద్ధానికి శాశ్వత ముగింపు పలకడమే తమ ప్రధాన

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# రాహుల్ గౌరవంగా తప్పుకోవడమే మంచిదా!?

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష సభ్యుడు రాహుల్‌గాంధీ.. గౌరవంగా పార్టీ పదవుల నుంచి తప్పు కోవడమే మంచిదా? ఆయన మౌనంగా ఉండడమే బెటరా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. దాదాపు మూడు ఎన్నికలుగా పార్టీని గెలిపించుకోలేక పోతున్న వైనంతోపాటు.. ఆయన వ్యవహరిస్తున్న తీరు కూడా.. పార్టీలో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్యంగా కేంద్రంలోని బీజేపీని టార్గెట్ చేసే విషయంలోనూ ఆయన వెనుకబడుతున్నారు. ఈ పరిణామాలు.. పార్టీలో తీవ్ర అసంతృప్తికి, వ్యతిరేక ధోరణికి కూడా దారితీస్తున్నాయి. రాహుల్‌పై గత కొన్నాళ్లుగా సీనియర్లు అసంతృప్తితోనే ఉన్నారు. పార్టీ కాదన్నా.. ఔనన్నా ఇది నిజం. ప్రస్తుత ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఈఅసంతృప్తి పరోక్షంగా పార్టీని దెబ్బతీసేలా వ్యవహరించేలా చేస్తోంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కనీస పరువు నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ అల్లాడుతోంది. ఈ క్రమంలో నాయకులు కూడా ఐక్యంగా ఉండాలి.కానీ, దీనికి భిన్నమైన వైఖరితో సీనియర్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల వేళ పనిగట్టుకుని పొరుగు పార్టీ బీజేపీని భుజాన మోస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీని పరోక్షంగా ఆకాశానికి ఎత్తేస్తున్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సరిగా వ్యవహరించడం లేదని.. ముఖ్యంగా అమెరికా కనుసన్నల్లో మోడీ పాలన సాగిస్తున్నారని.. రాహుల్‌గాంధీ పార్లమెంటులోనూ బయట కూడా విమర్శలు గుప్పిస్తున్నారు.అయితే.. దీనికి భిన్నంగా పార్టీ సీనియర్లు పలువురు... మోడీని మెచ్చుకుంటున్నారు. మోడీ చాలా స్థితః ప్రజ్ఞతతో వ్యవహరిస్తున్నారని.. అందుకే ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా.. భారత్‌లో మాత్రం దానికి భిన్నంగా చమురు, గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బందులు లేవని.. బీజేపీ నాయకుల కంటే కూడా.. ఎక్కువగా కాంగ్రెస్ సీనియర్లు ఎక్స్ వేదికగా మోడీని కొనియాడేస్తున్నారు. ఈ ప్రభావం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపై పడే అవకాశం కనిపిస్తోంది.

### రాహుల్‌పైనే రచ్చ!

అయితే.. ఈ కారణాల నేపథ్యంలో రాహుల్ ఎందుకు మౌనంగా ఉండాలన్నది ప్రశ్న. ఎందుకంటే.. సీని యర్లకు, రాహుల్ గాంధీకి మధ్య భారీ గ్యాప్ పెరుగుతోంది. ఇది ఎన్నికల వేళ మరింత ఎక్కువగా ఉంటోం ది. కేవలం రాహుల్‌పై ఉన్న అక్కసుతోనే.. సీనియర్లు యూటర్న్ తీసుకుంటున్నారన్నది వాస్తవం. అందుకే మరికొందరు నాయకులు రాహుల్ గౌరవంగా తప్పుకోకపోతే.. పార్టీ మరింతగా నష్టపోతుందని వ్యాఖ్యానిస్తున్నారు.

## అమరావతి పనుల్లో వేగం పెంచండి..

# గడువులో రాజీ లేదు

- మొదటి పేజి తరువాయి

నిర్మాణ వ్యయాన్ని అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులు అప్పగించిన తీరును అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం రాజధానిలో 20 వేల మంది కార్మికులు, నిపుణులు పనిచేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడు తూ... “రాజధాని నిర్మాణం అనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్ కాదు. ఈ బృహత్కార్యంలో పాలుపంచుకుంటున్న మీరంతా చరిత్రలో భాగస్వాములు అవుతున్నారు. ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉండొచ్చు, కానీ ఒక రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు” అని అన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి ‘ఫ్యూచర్ సిటీ’గా నిర్మించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని క్షేత్రస్థాయిలో సాకారం చేయాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలదేనని స్పష్టం చేశారు. ప్రతి నిర్మాణ సంస్థ నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు, నెలవారీ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. ఎంత మంది కార్మికులు, ఎంత యంత్ర సామగ్రి అవసరం, ప్రస్తుతం ఎంత వాడుతున్నారనే వివరాలను ఆరా తీశారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పూర్తి చేయాల్సిన పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యత, వ్యయ నియంత్రణ, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక టెక్నాలజీ వినియోగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. పనుల పూర్తి కోసం అవసరమైతే మానవ వనరులను పెంచుకోవాలని, ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేసి ప్రారంభించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## వైసీపీ దృష్టిలో అమరావతి శాసన రాజధాని మాత్రమే

అమరావతి రాజధాని విషయంలో వైసీపీ వైఖరిని బొత్స సత్యనారాయణ మరోసారి స్పష్టం చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపినప్పటికీ... వైసీపీ మాత్రం తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. తాజాగా బొత్స మాట్లాడుతూ... అమరావతి తమకు కేవలం శాసన రాజధాని మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. తద్వారా ‘మూడు రాజధానుల’ విధానానికే తాము కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. కేవలం అమరావతి కోసమే రూ. 1.10 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. ఇంత భారీ మొత్తాన్ని ఒకే చోట వెచ్చించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము అమరావతికి వ్యతిరేకం కాదని, కేవలం రాజధాని అభివృద్ధి పేరుతో జరిగే అవినీతికి మాత్రమే వ్యతిరేకమని అన్నారు. అమరావతి ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం వేగంగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో తాము ప్రత్యామ్నాయ మార్గాల గురించి ఆలోచించాల్సి ఉంటుందని హెచ్చరించారు.గత వైసీపీ ప్రభుత్వం వికేంద్రీకరణ పేరుతో అమరావతి,

విశాఖపట్నం, కర్నూలులను మూడు రాజధానులుగా ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మించేందుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత సాధించడంతో పాటు, పనులను వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలో బొత్స చేసిన వ్యాఖ్యలు వైసీపీ తన పాత వైఖరికే కట్టుబడి ఉందనే సంకేతాలను ఇస్తున్నాయి.

## ప్రళయం విరుచుకుపడడానికి 48 గంటలే మిగిలి ఉంది

- మొదటి పేజి తరువాయి

వల్ల హర్మూజ్ జలసంధిలో చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరిగాయి.“ఇక ఆలస్యం కాకముందే ఓ ఒప్పందానికి రండి” అంటూ ట్రంప్ ఇరాన్‌కు సూచించారు. యుద్ధం నాలుగో వారానికి చేరిన నేపథ్యంలో, అవసరమైతే ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లపై కూడా దాడి చేస్తామని ట్రంప్ గతంలో బెదిరించారు. అంతేకాకుండా, హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికా తీసుకోదని, చమురు అవసరమైన దేశాలు తమ నౌకలను తామే రక్షించుకోవాలని లేదా అమెరికా నుంచి చమురు కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ట్రంప్ హెచ్చరికలతో అంతర్జాతీయంగా

ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. యుద్ధం కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న ఇరాన్ చమురు ఎగుమతులపై ఈ పరిణామాలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## అమరావతి అంటే అప్పు కాదు... 5 కోట్ల ఆంధ్రులకు అక్షయపాత్ర

- మొదటి పేజి తరువాయి

ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్, వైసీపీ నేతల తీరును ఎండగట్టారు. తాడేపల్లి ప్యాలెస్ పెత్తందారుడి అవినీతిని కప్పిపుచ్చి, ఆ పాపాన్ని చంద్రబాబుకు అంటగట్టాలని సజ్జల రామకృష్ణారెడ్డి అండ్ కో ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

**రాజధానిపై వైసీపీలో గందరగోళం**

అమరావతి అంశాన్ని వైసీపీ నేతలు ఒక మ్యూజికల్ చైర్ గేమ్‌గా మార్చేశారని బుద్దా వెంకన్న విమర్శించారు. ఒకవైపు సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి వద్దు అంటుంటే, మరోవైపు బొత్స సత్యనారాయణ రాజధానిని పూర్తి చేయాలని అంటారని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి మూడు రాజధానులు, మెంటల్ గన్ అంటూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని, ఒక విధానమంటూ లేని పార్టీ వైసీపీ అని దుయ్యబట్టారు. అమరావతిపై విషం చిమ్మడం అంటే రాష్ట్ర యువత భవిష్యత్తుపై దాడి చేయడమేనని ఆయన హెచ్చరించారు.

**అమరావతి అప్పు కాదు.. రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్**

రాజధాని ఖర్చు ప్రజలపై పడుతుందంటూ సజ్జల చెబుతున్నది అతిపెద్ద డ్రామా అని వెంకన్న కొట్టిపారేశారు. “అమరావతి కోసం రైతులు ఇచ్చిన భూముల విలువ సుమారు రూ. 3 లక్షల కోట్లు. నాడు చంద్రబాబు హైదరాబాద్‌లో ఎకరం లక్ష రూపాయల భూమిని రూ. 150 కోట్లకు ఎలా చేర్చారో, అమరావతిని కూడా అదే స్థాయి గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడి మిగులు భూముల ద్వారా వచ్చే నిధులతో రాజధానిని నిర్మించడమే కాకుండా, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలను అభివృద్ధి చేయవచ్చు. ప్రభుత్వ నిధులతో పనిలేకుండా సంపద సృష్టించే మ్యాజిక్ అమరావతి సొంతం” అని ఆయన వివరించారు.

**భూకబ్జాలపై మాట్లాడేందుకు వైసీపీకు అర్హత లేదు**

భూముల గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ నేతలకు లేదని బుద్ధా వెంకన్న అన్నారు. చంద్రబాబు 500 ఎకరాలతో ఐటీ రంగాన్ని తెచ్చి 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తే, జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 5.30 లక్షల ఎకరాల భూములను కబ్జా చేసి ఒక్క ఉద్యోగమైనా ఇవ్వలేదని ఆరోపించారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు 8,000 ఎకరాలు, ఇడుపులపాయలో 600 ఎకరాల అసైన్డ్ భూములు, కడప, స్వర్ణముఖి ఫారెస్ట్ భూములను వైకాపా నేతలు కబ్జా చేశారని ఆయన ఆరోపణలు చేశారు. కబ్జా సంస్కృతి వైసీపీది అయితే, కల్పతరువు లాంటి అభివృద్ధి సంస్కృతి టీడీపీదని స్పష్టం చేశారు.

**నిర్మాణ ఖర్చులపై చర్చకు సిద్ధమా?**

జగన్ రెడ్డి తన విలాసం కోసం రుషికొండలో పర్యావరణాన్ని నాశనం చేసి, చదరపు అడుగుకు రూ.35,000 ఖర్చుతో రెండంతస్తుల

భవనం కట్టారని, అదే అమరావతిలో 50 అంతస్తుల భవనాన్ని చదరపు అడుగుకు కేవలం రూ.6,000తో నిర్మిస్తుంటే బురదజల్లుతారా అని ప్రశ్నించారు. రుషికొండ ప్యాలెస్, అమరావతి నిర్మాణ ఖర్చులపై చర్చకు వైకాపా నేతలు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు.

**రాజధానికి సంపూర్ణ చట్టబద్ధత**

ఇన్నాళ్లు రాజధానికి చట్టబద్ధత లేదని మాట్లాడటం వైసీపీ నేతల అవగాహనారాహిత్యానికి నిదర్శనమని వెంకన్న అన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులతో పాటు ఇప్పుడు పార్లమెంట్ చట్టం ద్వారా అమరావతికి సంపూర్ణ చట్టబద్ధత లభించిందని తెలిపారు. ఇది పెట్టుబడిదారుల్లో కొండంత విశ్వాసాన్ని నింపిందని, 175 నియోజకవర్గాల యువతకు కల్పతరువుగా మారుతుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టే జగన్‌కు రాజకీయాల్లో ఉండే అర్హత లేదని, చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం జరిగి తీరుతుందని బుద్ధా వెంకన్న ధీమా వ్యక్తం చేశారు.

## బీఆర్ నాయుడిని తొలగించాలని

# రోజా, భూమన డిమాండ్

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడును తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ నేతలు నిరసనలు ఉద్ధృతం చేశారు. అప్పలాయగుంటలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ మంత్రి ఆర్కే రోజా ప్రత్యేక పూజలు నిర్వహించి, కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తిరుమలలో అనేక వివాదాలు, అపశ్రుతులు చోటుచేసుకుంటున్నాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ నాయుడు వ్యవహారశైలి వల్ల కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని మండిపడ్డారు. ఆయనను చైర్మన్ పదవి నుంచి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను లక్ష్యంగా చేసుకుని రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. “బీఆర్ నాయుడుపై చర్యలు తీసుకోలేకపోవడం చంద్రబాబు చేతగానితనం. తమ వ్యక్తిగత విషయాలను ఎక్కడ బయటపెడతారో అని లోకేశ్, చంద్రబాబు భయపడుతున్నారా?” అని ప్రశ్నించారు. “లడ్డూ నెయ్యి విషయంలో ఏమీ లేకపోయినా మెట్లు కడిగిన పవన్ కల్యాణ్... ఇప్పుడు బీఆర్ నాయుడు వ్యవహారంలో ఎలాంటి ‘ప్రోక్షణ’ చేస్తారు? దీనిపై ఎందుకు స్పందించడం లేదు?” అని నిలదీశారు. లడ్డూ విషయంలో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలని సిట్ నివేదికలో తేలిందని... కాబట్టి చంద్రబాబు అలిపిరి వద్ద సాష్టాంగ నమస్కారం చేసి హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం...

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం, ఘర్షణ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. రెండు రోజుల క్రితం అమిత్ షా పశ్చిమ బెంగాల్‌లోని భవానీపూర్‌లో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.దీనితో బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని కోరింది. ఆయన నివేదిక సమర్పించడంతో దాని ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యులను చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకున్నది. అధికారులు శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమయ్యారని పేర్కొంది.కాగా, భవానీపూర్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు. ఆమెపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సువేందు అధికారి బరిలోకి దిగారు. దీనితో ఈ నియోజకవర్గం కీలకంగా మారింది. ఇక్కడ మమతా బెనర్జీని ఓడించాలని బీజేపీ అన్ని ప్రయత్నాలు చేస్తోంది.

## ఆ సినిమాలపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్ష పార్టీలు ‘ధురందర్’, ‘ది కేరళ స్టోరీ’, ‘ది కశ్మీర్ ఫైల్స్’ వంటి సినిమాలతో పాటు పలు అంశాలపై ఉద్దేశపూర్వకంగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని ఆయన బహిరంగంగా ఆరోపించారు. కేరళ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఒక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. “కాంగ్రెస్, యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ పార్టీలు ప్రతి విషయంలోనూ అబద్ధాలు చెబుతాయి. అది వారి నైజంగా మారింది. దేశాన్ని తప్పుదోవ పట్టించడమే వారి స్వభావం” అని అన్నారు. సినిమాల విషయంలోనూ ప్రతిపక్షాలు ఇదే తీరును ప్రదర్శిస్తున్నాయని ఆయన విమర్శించారు. “అబద్ధాలు చెప్పడంలో వారు నిపుణులు. ‘ది కేరళ స్టోరీ’ వచ్చినప్పుడు అదంతా అబద్ధం అన్నారు. ‘ది కశ్మీర్ ఫైల్స్’ వచ్చినప్పుడు కూడా అదే మాట అన్నారు. ఇప్పుడు ‘ధురందర్’ సినిమా విషయంలోనూ అబద్ధమని ప్రచారం చేస్తున్నారు” అని ప్రధాని పేర్కొన్నారు. గతంలో సీఏఏ చట్టం తెచ్చినప్పుడు కూడా దేశవ్యాప్తంగా ఎన్నో అబద్ధాలు ప్రచారం చేశారని, కానీ ఇప్పుడు ఆ చట్టం అమల్లోకి వచ్చినా దేశానికి ఎలాంటి నష్టం జరగలేదని మోదీ గుర్తుచేశారు. “యూసీసీ, ఎన్‌సీఆర్‌ఏ వంటి అంశాల్లోనూ వారు అవే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. గోవాలో దశాబ్దాలుగా యూసీసీ అమల్లో ఉంది. అబద్ధాలు వ్యాప్తి చేయడమే వారి వ్యాపారం” అని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ‘ధురందర్’, వివేక్ అగ్నిహోత్రి రూపొందించిన ‘ది కశ్మీర్ ఫైల్స్’, సుదీప్తో సేన్ డైరెక్ట్ చేసిన ‘ది కేరళ స్టోరీ’ చిత్రాలు వాటి కథావస్తువుల కారణంగా రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, కశ్మీరీ పండిట్ల వలస, కేరళ యువతుల ఉగ్రవాద రిక్రూట్‌మెంట్ వంటి అంశాలపై ఈ సినిమాలు తెరకెక్కాయి.

## ఆయనకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి

- మొదటి పేజి తరువాయి

ఎప్పుడూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.కర్ణాటకలోని సింధనూరు హోసళ్లీ క్యాంపులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్‌ను శనివారం లోకేశ్ ప్రారంభించారు. కేంద్ర మంత్రి కుమారస్వామి, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు. కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఆయన కొనియాడారు. దేశం కోసం సైనికులు చేస్తున్న ప్రాణత్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.

## గీత దాటితే సస్పెన్షన్ తప్పదు

- మొదటి పేజి తరువాయి

మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత కార్యాలయాల నుంచి ఫోన్లు వచ్చినా ఎమ్మెల్యే తన పంతం వీడకపోవడం చర్చనీయాంశమైంది.

ఈ వ్యవహారంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. “వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ గౌరవాన్ని పణంగా పెట్టేది లేదు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే పునరాలోచన లేకుండా సస్పెండ్ చేస్తా. రాజకీయాల్లో సుదీర్ఘ కాలం ఉండాలనుకుంటున్నారా? లేక ఒక్కసారే ఎమ్మెల్యేలుగా మిగిలిపోవాలనుకుంటున్నారా? మీరే తేల్చుకోవాలి” అంటూ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తేవడం, కార్యాలయాల్లో బైఠాయించడం వంటి చర్యలు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తాయని, ఇలాంటి వాటిని భరించే ప్రసక్తే లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఇరాన్‌పై ఆగని దాడులు.. శాశ్వత పరిష్కారం కావాలన్న అబ్బాస్ అరాఘ్చి

- మొదటి పేజి తరువాయి

లక్ష్యమని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చి శనివారం స్పష్టం చేశారు. అమెరికా మీడియా తమ వైఖరిని తప్పుగా చిత్రీకరిస్తోందని ఆయన ఆరోపించారు.పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇస్లామాబాద్‌లో అమెరికా అధికారులతో జరిగే చర్చలకు ఇరాన్ హాజరుకావడం లేదని వాల్ స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ప్రచురించింది. ఈ కథనాన్ని ఖండిస్తూ అరాఘ్చి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో ఒక ప్రకటన విడుదల చేశారు. “చర్చల కోసం ఇస్లామాబాద్ వెళ్లడానికి మేము ఎప్పుడూ నిరాకరించలేదు. మధ్యవర్తిత్వ ప్రయత్నాల కోసం పాకిస్థాన్‌కు మేం కృతజ్ఞతలు తెలుపుతున్నాం” అని ఆయన పేర్కొన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి 28న టెహ్రాన్‌తో పాటు ఇతర ఇరాన్ నగరాలపై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేయడంతో ఈ వివాదం మొదలైంది. ఈ దాడుల్లో ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖొమైనీ మరణించారు. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్, మధ్యప్రాచ్యంలోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేస్తోంది.“మాపై రుద్దిన ఈ చట్టవిరుద్ధమైన యుద్ధానికి శాశ్వతమైన, నిశ్చయాత్మకమైన ముగింపు పలికే నిబంధనలే మాకు ముఖ్యం” అని అరాఘ్చి తన ప్రకటనలో స్పష్టంగా పేర్కొన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ కన్నా, యుద్ధాన్ని పూర్తిగా ఆపే ఒప్పందంపైనే తమ దృష్టి ఉందని ఆయన పరోక్షంగా తేల్చిచెప్పారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# పాల ఆటోను ఢీకొట్టిన ద్విచక్రవాహనం.. యువకుడు మృతి మరో వ్యక్తికి గాయాలు





పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 04, నియోజకవర్గ పరిధిలోని గంగవరం మండలంలోని గంగవరం పంచాయతీ దండపల్లె రోడ్డు నందు శుక్రవారం రాత్రి మారేడుపల్లె గ్రామం మలుపువద్ద ఓ ద్విచక్ర వాహనం మరియు ఎదురుగా వస్తున్న పాల ఆటో ఢీకొన్న ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన సంజయ్ (25) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.కాగా అతనితో బాటు వెనుక నున్న మరో యువకుడు రాజు(24) కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే 108 వాహనంలో ఇద్దరినీ పలమనేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన సంజయ్ ను పోస్ట్ మార్టం కోసం ఆ వార్డుకు తరలించగా, తీవ్రంగా గాయపడిన రాజుకు ప్రథమ చికిత్స చేసిన అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం చిత్తూరు ఆసుపత్రికి తరలించారు.కాగా ఈ ప్రమాదంలో పాల ఆటో డ్రైవర్ కల్లుపల్లెకు చెందిన హరికృష్ణకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదంపై గంగవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాకాణి పూజిత ఆధ్వర్యంలో నెల్లూరులో మహిళా సదస్సు





నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 4. నెల్లూరులో మహిళా సదస్సుకు భారీ సంఖ్యలో హాజరైన మహిళలు, ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి కాకాణి పూజిత ఆధ్వర్యంలో నెల్లూరు నగరం ,గాంధీ నగర్ లోని ఆర్ ఎస్ ఎన్ కళ్యాణ మండపంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి, వార్డు స్థాయి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగాలకు అధ్యక్షులుగా నియమితులైన మహిళలతో సమావేశమైన,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి స్థానిక మహిళా నేతలు, తదితరులు మహిళా సదస్సుకు భారీ స్పందన భారీగా తరలివచ్చి, తమ స్పందనను తెలియజేసిన నెల్లూరు జిల్లా మహిళలు ఆద్యంతం ఆసక్తికరంగా, కూటమి పాలనలో మహిళలపై జరుగుతున్న అనేక అఘాయిత్యాలను,ఆకృత్యాలను, సభలో చర్చించిన మహిళలు నెల్లూరు మహిళా సదస్సుకు విచ్చేసిన వరదు కళ్యాణి విజయవంతం చేసిన స్థానిక మహిళా నేతలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన కాకాణి పూజిత

# టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ని తొలగించాలి..కోవూరులో వైసీపీ నేతల నిరసన..






కోవూరు. పెన్ పవర్ ఏప్రిల్ 4. :టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును పదవి నుండి వెంటనే సస్పెండ్ చేయాలని కోవూరులో వైసిపి నాయకులు నిరసన చేపట్టారు. శనివారం షుగర్ ఫ్యాక్టరీ సమీపంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల పవిత్ర ఆలయమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్గా ఉంటూ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ కామక్రీడలకు పాల్పడుతూ హిందూ మనోభావాలను దెబ్బతీసిన అతనిని వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. గతంలో బాంబు బ్లాస్టింగ్ లో వెంకటేశ్వర స్వామి దయ వల్ల బయటపడ్డాడని ప్రగల్బాలు పలుకుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, అలాంటి వెంకటేశ్వర స్వామిని అపవిత్రము చేస్తుంటే అతనిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించామన్నారు.మహిళలను కించపరిచేలా వ్యవహరిస్తున్న ఇతనిని వెంటనే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాసలీలల,బి.ఆర్. నాయుడు ను తొలగించాల్సిందే - కాకాణి





నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 4. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం,పొదలకూరు మండలం కేంద్రంలోని శ్రీలక్ష్మి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బి ఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ పదవికి వెంటనే రాజీనామా చేయాలని భక్తులు,మహిళలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి డిమాండ్ చేస్తూ, నిరసన తెలియజేసిన మాజీ మంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు “డా” కాకాణి గోవర్ధన్ రెడ్డి మాజీ మంత్రి కాకాణి కి వేదమంత్రాల నడుమ, మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికిన, ఆలయ అర్చకులు, స్థానికులు నైతిక విలువలు లేని బి ఆర్ నాయుడు కి పవిత్ర పదవి ఇవ్వడం సరికాదన్న కాకాణి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అవినీతి, అనైతిక కార్యక్రమాలు పెచ్చరిల్లిపోతున్న కాకాణి చంద్రబాబు మహిళల పై ఎవరైనా చెయ్యి వేస్తే,అదే ఆఖరి రోజు అవుతుందని చెబుతూనే ఉన్నాడన్న కాకాణి మా ప్రభుత్వం వస్తే మహిళల వైపు చూడడానికే భయపడతారని పవన్ కళ్యాణ్ ప్రగల్బాలు పలికాడన్న కాకాణి మహిళలకు జగన్మోహన్ రెడ్డి పాలనలోనే రక్షణ పొందారన్న కాకాణి


# ఆపి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ.. డ్రైవర్ కు గాయాలు..



ఆత్మకూరు పెన్ పవర్ ఏప్రిల్ 4 కర్నూలు నుండి తిరుపతికి దాన్యపులోడుతో వెళ్తున్న లారీ ప్రమాదానికి గురై డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి.. నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ఆత్మకూరు సమీపంలో పంచర్ అయిన ఓ లారీ రోడ్డుపై నిలిపి

ఉండగా ధాన్యపు లోడ్ తో వెళ్తున్న ఓ లారీ వెనుక నుంచి ఢీకొన్నది. ధాన్యపు లోడు లారీ డ్రైవర్ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.ప్రమాద ప్రాంతాన్ని ఆత్మకూరు ఎస్సై జిలాని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతి



పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 05, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్రశాఖ పిలుపు మేరకు చిత్తూరు జిల్లా పలమనేరు తాలూకా శాఖ ఐదు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎన్.అమరనాథరెడ్డికి ఆసంఘం అసోసియేట్ అధ్యక్షులు గురురాజా రావు శనివారం అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యంగా 70 నుండీ 75 సంవత్సరాలు పూర్తి అయిన వారికి గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మంజూరు చేసిన విధంగా 10శాతం,15 శాతంగా పునరుద్ధరించాలన్నారు. చనిపోయిన రిటైర్డ్ ఉద్యోగులకు దహనం సంస్కారాలకు ఒక నెల పెన్షన్ ఇచ్చేవారని దానిని 25 వేలకు తగ్గించారని,ప్రస్తుత పరిస్థితుల్లో అది సరిపోదు కావున ఒక నెల పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశామని,కమ్యూటేషన్ రికవరీ కాలాన్ని 15సం”రాల నుండి 12సం’ రాలకు తగ్గించాలన్నారు.12 వ వేతన సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఈహెచ్ఎస్ కార్డులపై నగదు రహిత వైద్యాన్ని అందించాలని,పై సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని,ఈ సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేసిన వినతి పత్రాన్ని పంపిస్తామని తెలిపారు.అలాగే అమరావతిని మనరాష్ట రాజధానిగా కేంద్ర ప్రభుత్వంతో ఆమోదింప చేసిన కూటమి ప్రభుత్వానికి పెన్షనర్ల సంఘపక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురు రాజారావుతో బాటు పలమనేరు యూనిట్ నాయకులు గౌస్, క్రిష్ణమూర్తి,మోహన్, జ్ఞానాళ్వర్,ప్రకాష్, ఈశ్వరాచారి,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాపులూరు హైస్కూల్ లెవెలింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలి



నాయుడుపేట, పెన్ పవర్,ఏప్రిల్ 04 నాయుడుపేట మండలంలోని కాపులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ లెవలింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి వినతి పత్రం అందజేశారు.శనివారం సూళ్లూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేత కాపులూరు చక్రపాణి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాపులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు ఆయన వివరించారు.పాఠశాల ఆవరణ లోతుగా ఉన్నందువల్ల వర్షాకాలంలో నీటితో నిండిపోయి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే వీలైనంత త్వరగా పాఠశాల ఆవరణ లెవలింగ్ పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 4. దామరమడుగులో ఈనెల ఆరో తేదీ నుంచి 19వ తేదీ వరకు పార్లమెంట్ పరిధిలోని యువకులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు డాక్టర్ వేమిరెడ్డి అర్జున్ రెడ్డి యూత్ సభ్యులు దామరమడుగు గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఉన్న యువత ఈ క్రికెట్ టోర్నమెంట్లలో పాల్గొనాల్సిందిగా వారు ఆహ్వానించారు ఈ టోర్నమెంట్ లో పాల్గొని వారికి ఎలాంటి రుసుము లేకపోగా వస్తువులు సైతం కల్పించడం జరుగుతుందన్నారు

ఈనెల 19వ తేదీన జరిగే విపిఆర్ జన్మదిన ఉత్సవాలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా లక్ష రూపాయలు రెండవ బహుమతి 75000 మూడో బహుమతి 50,000 ఇవ్వడం జరుగుతుందని వారు వెల్లడించారు.

# మా సహనాన్ని పరీక్షించ వద్దు




బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 4. కోవూరు మాజీ శాసనసభ్యులు చేసే ఆరోపణలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు ఇదే విధంగా రెచ్చగొట్టే పద్ధతులు అవలంబిస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని వారు హెచ్చరించారు చికెన్ వేస్ట ఇసుక దందాలు జరుగుతున్నాయని అందులో తమ పార్టీ నాయకుల హస్తము ఉందంటూ పదేపదే సాక్షి పత్రికలో ప్రచురించడం దుర్మార్గమన్నారు. అసలు రాజకీయాలకు విలువ లేకుండా చేసిన ఘనత తమరికే దక్కుతుందని ఎద్దేవా చేశారు ఒక్కసారి నీ రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే నీ నైజం ఎలాంటిదో ప్రజలకు తెలుస్తుందన్నారు మా ప్రభుత్వంలో కమిషన్ల కోసం పనులు చేసే నాయకులు ఎవరూ లేరని తమ నాయకులు తమ సొంత డబ్బుతో పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజల వద్ద గుర్తింపు తెచ్చుకుంటున్నారని అలాంటి వారిని కూడా మాజీ శాసనసభ్యులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు తామరమడుగులో జరిగిన దామరమడుగు లో జరిగిన దామరమడుగులో తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షుడు బెజవాడ జగదీష్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఇంకా పలువురు యువకులు పాల్గొని మాట్లాడారు

# పెంచిన పన్నులను తగ్గించాలి






ఆత్మకూరు పెన్ పవర్ ఏప్రిల్ 4 నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని 19వ వార్డు సచివాలయం వద్ద నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో స్థానిక ప్రజలు, సిపిఎం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు..198 జీవో ప్రకారము మున్సిపాలిటీ పరిధిలో ఉండే గృహాలకు ప్రతి ఏడాది పన్నులు పెంచుతూ పేద ప్రజలకు భారంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందికరంగా ఉండే 198 జీవోను వెంటనే రద్దుపరచాలని అలాగే పెంచిన పన్నులను తగ్గించాలని, ఏడాదిలో నూట యాభై రోజులు పేదలకు పనులు కల్పించాలని కోరుతూ నిరసన తెలిపారు.. నిరసన అనంతరం సచివాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు..

# నూతనంగా నియమితులైన స్పెషల్ ఆఫీసర్ తో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి





నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 4. నెల్లూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన స్పెషల్ ఆఫీసర్ లతో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా ఐదు ఏళ్ళలో గ్రామ ప్రజలకు విశిష్ట సేవలు అందించిన సర్పంచులకు సన్మానం చేసిన టీడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళులా సాగుతున్నాయి. గ్రామాలలో ఎక్కడా కూడా ఘర్షణలు లేకుండా, కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధి జరుగుతుంది.టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ సహాయసహకారాలతో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారథ్యంలో ఎన్నడూ లేని విధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతోంది. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిపై కార్యక్రమంలో ఏం.ఆర్.ఓ., ఏం.డి.ఓ., డి.టి., ఈఓ.పి.ఆర్.డి., పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందిన దీపాలను వెలిగించిన మోర్ల సుప్రజా మురళి





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 4. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు అమరావతిని రాజధానిగా ఆమోదిస్తూ అమరావతి బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందిన సందర్భంగా, ఇంటిముందు దీపాలను వెలిగించి జై అమరావతి అని నినాదాలు చేసిన బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులతో కలిసి కొవ్వొత్తుల వెలిగించి, ర్యాలీలో పాల్గొనడం జరిగింది.... ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వి శేషయ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు..

# బస్సులు పై విస్తృత తనిఖీలు రవాణా శాఖ









ఆత్మకూరు పెన్ పవర్ ఏప్రిల్ 4. ప్రయాణికుల భద్రతే లక్ష్యం -- ట్రావెల్స్ బస్సులపై విస్తృత తనిఖీలు రవాణా శాఖ మరియు అగ్నిమాపక శాఖతో సంయుక్త చర్యలు.-జిల్లా ఎస్.పి. డా. అజిత వేజెండ్ల, ఐపీఎస్ నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ప్రయాణికుల ప్రాణ భద్రతను కాపాడడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం లక్ష్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై విస్తృత స్థాయిలో తనిఖీలు కొనసాగుతున్నాయని జిల్లా ఎస్.పి. డా. అజిత వేజెండ్ల, ఐపిఎస్ తెలిపారు.ఈ తనిఖీలు జిల్లా ఎస్.పి ఆదేశాలు, అలాగే అడిషనల్ ఎస్.పి. (అడ్మిన్) సి.హెచ్. సౌజన్య సూచనల మేరకు పోలీస్ శాఖ మరియు రవాణా శాఖ మరియు అగ్నిమాపక శాఖల సంయుక్త సమన్వయంతో నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా ఆత్మకూరు పరిధిలోని ఏ.ఎస్.పేట గ్రామంలో ట్రావెల్స్ బస్సుల ప్రారంభ స్థలంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ప్రతి బస్సును సవివరంగా పరిశీలిస్తూ భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తున్నారా అనే అంశాన్ని అధికారులు పరిశీలించారు.తనిఖీల్లో ప్రధానంగా పరిశీలించిన అంశాలు: వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు డ్రైవర్ల చెల్లుబాటు అయ్యే లైసెన్సులు ఓవర్‌లోడింగ్ పరిస్థితులు ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ల పనితీరు అగ్నిమాపక పరికరాల అందుబాటు ప్రమాదకర వస్తువుల రవాణా తనిఖీల సందర్భంగా డ్రైవర్లు, కోచ్ అటెండెంట్లకు భద్రతా నియమాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడమేకాకుండా, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన చర్యలపై (ఎమర్జెన్సీ యాక్షన్ ప్లాన్ ) అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవీ రాములు, ఫైర్ ఆఫీసర్ రమణయ్య పాల్గొనగా, ఆత్మకూరు పోలీస్ సిబ్బంది సమన్వయంతో తనిఖీలు విజయవంతంగా నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా పోలీసులు హెచ్చరించారు ప్రయాణికులు తమ ప్రయాణాల సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించని పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ విభాగం, ఆర్ టి ఏ అధికారులకు లేదా అత్యవసర సేవల నెంబర్ 112 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్.పి. విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతే మా ప్రధాన కర్తవ్యం -- నెల్లూరు జిల్లా పోలీస్ శాఖ

# గుంటూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్...




గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 04, గుంటూరు జిల్లానుసర్వతోముఖాభివృద్ధి పథంలో నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం గుంటూరు జిల్లా కలెక్టరేట్ లోని శంకరన్ కమిటీ హాల్‌లో మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన "బడ్జెట్ అవుట్ రీచ్ ఈవెంట్ - 2026-27" నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కీలక అంశాలను ప్రస్తావించారు.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి.రాష్ట్ర బడ్జెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ప్రతి జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి వరకు బడ్జెట్ ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని మంత్రి దుర్గేష్ తెలిపారు. స్థానిక అవసరాలు, రంగాల వారీ ప్రాధాన్యతలను బట్టి నిధుల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు.

సమీక్షా సమావేశం,ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధిపై జరగనున్న సమీక్షా సమావేశానికి ముందే ప్రజాప్రతినిధులు మరియు అధికారులు తమ పరిధిలోని ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై పూర్తి స్పష్టతతో ఉండాలని మంత్రి దుర్గేష్ ఆదేశించారు. తొలుత 7వ తేదీన సమీక్షా సమావేశం అనుకున్నప్పటికీ 11కి వాయిదా పడిందన్నారు.

అధికారులకు దిశానిర్దేశం.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మకు అభినందనలు తెలుపుతూ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. శాఖల వారీగా, మండలాల వారీగా సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో నివేదికలు సిద్ధం చేయాలన్నారు.

ప్రజా భాగస్వామ్యంతోనే కార్యక్రమాలు.ప్రభుత్వ లక్ష్యాలను, బడ్జెట్ కేటాయింపులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అందరం కలిసికట్టుగా జిల్లాను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ముందుగా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పష్టమైన అవగాహనతో ఉండాలని సూచించారు.

కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తమ ప్రాంతాల్లోని సమస్యలను మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీనిస్తూ తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, గల్లా మాధవి, నజీర్ అహ్మద్, రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎస్.ఎస్.కె. ఖాజావలి, నగర కమిషనర్ మయూర్ అశోక్ మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు...

# పాత దుస్తులతో బ్యాగులు... పర్యావరణానికి మేలు....ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ....





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 04. విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం ఉదయం వన్ టౌన్ లో గల మహాత్మా గాంధీ పాఠశాలలో వినియోగించిన పాత దుస్తులతో బ్యాగుల తయారీ పోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాత దుస్తులను తమ చేతులతో బ్యాగ్ కుట్టి తీసుకువచ్చిన వారితో మాట్లాడారు. ఈ బ్యాగ్ దేనితో కుట్టారు? అని అడిగితే, వారు పాత దుస్తులతో కుట్టామని సమాధానం ఇచ్చారు. పాత దుస్తులను మనం ఎందుకు వాడాలి? అని అడగ్గా ఏదైనా వస్తువుని తిరిగి వాడటం, వ్యర్థాలని తగ్గించడం(రెడ్యూస్ ) అవుతుందని వారు సమాధానం ఇచ్చారు. పాత గుడ్డలనే ఎందుకు వాడాలి ప్లాస్టిక్ ని వినియోగించొచ్చుగా? అని అడిగితే, సింగిల్ యూస్ ప్లాస్టిక్ హానికరం అందుకే పర్యావరణహితమైన వస్తువులనే వాడాలి అని విద్యార్థులు కలెక్టర్ గారికి చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు విఎంసి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి లక్ష్మీశ పాత దుస్తులతో అందమైన బ్యాగులుగా కుట్టి తీసుకొచ్చిన విద్యార్థిని విద్యార్థులకు అభినందించారు, వారి సృజనాత్మకతను మెచ్చుకున్నారు. ఇలాగే ప్రతి ఒక్కరు వారు కుట్టి తీసుకువచ్చిన గుడ్డ సంచులను వాడాలని వారి తల్లిదండ్రులకి ఆ సంచులనే మార్కెట్ కి తీసుకువెళ్లి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. తాజాగా వచ్చిన అధ్యయనం ప్రకారం సింగిల్ యూస్ ప్లాస్టిక్ అండ్ వాడటం వల్ల తల్లిపాలలో కూడా మైక్రో ప్లాస్టిక్ అవశేషాలు కనిపిస్తున్నాయని.. ప్లాస్టిక్ భూమిలో కరగనందున అది మన పర్యావరణం లో హానికరమైన పదార్థంగా మారుతోందని అందుకే పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని, కేవలం వాతావరణానికి, భూమికి హాని కలుగుతున్నందుకే కాదు, మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవటానికైనా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలి అన్నారు. వేడి వేడి ఆహారం, ప్లాస్టిక్ లో వేయడం వలన హానికారక రసాయనాలు అందులో ఉత్పన్నమవుతాయని, ఆ ఆహారాన్ని మనం తినటం వలన అది క్యాన్సర్ కు దారితీస్తుందని అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్త అన్నారని, వారిలో ఉన్న సృజనాత్మకతను విస్తృతంగా వాడి ప్రజలకు అవగాహన కల్పించే విషయంలో ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. ఈ వేసవి సెలవుల్లో పాత గుడ్డలతో ఎక్కువ సంఖ్యలో బ్యాగులను తయారు చేయాలన్నారు. ఎవరైతే ఎక్కువ బ్యాగులు చేస్తారో వారికి ప్రత్యేక అవార్డును ఇస్తామని వారి తల్లిదండ్రులను సన్మానిస్తామని తెలిపారు. అలా విద్యార్థులు కుట్టిన గుడ్డ సంచులను రైతుబజార్లలో ప్రజలకు ఉచితంగా ఇచ్చి వారికి అవగాహన కల్పించి కేవలం గుడ్డ సంచులను వాడేటట్టు సమాజంలో ఒక మార్పు తీసుకొద్దామని విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చంద్రకళ, విజయవాడ నగరపాలక సంస్థ జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సాంబశివరావు,విఎంసి అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బి అన్నపూర్ణ, గాంధీజీ మున్సిపల్ స్కూల్ హెడ్ మాస్టర్ కె. మల్లికార్జున్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు....

# మాచర్లలో మహిళపై జరిగిన అమానుష ఘటనపై మహిళా కమిషన్ సీరియస్....

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 04, పల్నాడు జిల్లా మాచర్ల ఒంటరి మహిళపై జరిగిన అమానుష ఘటనపై ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న బాధిత మహిళను రాయపాటి శైలజ ఫోన్లో పరామర్శించారు. అత్యాచార ఘాతుకానికి పాల్పడిన నిందితుడిని గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మహిళా భద్రత, రక్షణ సంబంధించిన విషయాల్లో రాజీ పడే ప్రసక్తే లేదని మహిళలల జోలికొస్తే ఎంతటి వారైనా సహించేది లేదన్నారు....



# పూటుగా తాగేశారు!

కడప. పెన్ పవర్,ఏప్రిల్ 4:జిల్లాలోని మద్యంప్రియులు పూటుగా తాగేశారు. సర్కారు ఖజా నాకు కాసుల వర్షం కురిపించారు. మూడ్రోజుల కిందట ముగిసిన 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1155 కోట్ల మేర తాగేశారు. రాష్ట్రంలోని కూటమి సర్కారు నాణ్యమైన మద్యం అందిస్తున్నామని చెబుతూనే మద్యం విక్రయాలకు పూర్తిగా గేట్లు ఎత్తేసింది. ఫలితంగా తెల్లవారుజాము నుంచే మద్యం విక్రయాలు సాగిస్తోంది. జిల్లావ్యాప్తంగా బెల్టుషాపులు వ్యాప్తి చెందడంతో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా మద్యం ఏరులై పారుతోంది. కావాల్సిన వారికి కావాల్సినంత మందు దొరుకుతోంది. యువతరం దగ్గర నుంచి వయసు మళ్లిన వారి వరకు మద్యం గమ్మత్తులో మునిగిపో తున్నారు. ఫలితంగా జిల్లాలోని యువత జీవితాలను నిర్వీర్యం చేస్తు న్న పరిస్థితి కనిపిస్తోంది.ఖజానాలో కాసుల గలగలలు జిల్లాలోని తొమ్మిది ఎక్సైజ్‌స్టేషన్ల పరిధిలో 139 మద్యం దుకాణాల్లో విక్రయాలు జోరందుకున్నాయి. ఫలితంగా ప్రభుత్వ ఖజానా కాసుల గలగలతో నిండిపోయింది. 2025-26 ఆర్థిక సంవత్సరం లో రూ.1155.77 కోట్లు ఆదాయం చేకూరింది.

# బడ్జెట్ పై ప్రజలకు స్పష్టత ... మనందరి బాధ్యత : ప్రత్తిపాటి

**సంక్షేమం.. అభివృద్ధి యొక్క సమగ్ర ఆర్థిక స్వరూపమే బడ్జెట్.**
**అన్నిశాఖల అధికారులు, సిబ్బందికి బడ్జెట్ పై అవగాహన ఉండాలి.**
**చంద్రబాబు అనుభవం.. ఆలోచనల వల్లే రాష్ట్రానికి నిధులు.**
**బడ్జెట్ పై అవగాహనా సదస్సులో మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 04: చిలకలూరిపేట : బడ్జెట్ అంటే కేవలం ఆదాయవివరాలు, జమాఖర్చులు కాదని, ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యాచరణ సమగ్ర ఆర్థిక స్వరూపమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రికి ఉన్న అపారమైన అనుభవం.. ఆలోచనా విధానమే రాష్ట్రానికి నిధులు రాబడుతోందని మాజీమంత్రి తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్లో శనివారం 2026-27 రాష్ట్ర బడ్జెట్ పై అధికారులకోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సు (బడ్జెట్ అవుట్ రీచ్ ప్రోగ్రామ్ 2026-2027) లో ప్రత్తిపాటి మాట్లాడారు.

అభివృద్ధి.. సంక్షేమం.. అప్పుల చెల్లింపుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత మనదే

గత పాలకులు మోపిన అప్పులభారం తగ్గిస్తూనే.. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నిరంతరం జరుగుతున్న అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందనే సందేహం ప్రజలకు ఉంటుందని, ప్రభుత్వ ఆదాయ వ్యయాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రత్తిపాటి వివరించారు. రాష్ట్రానికి 1 లక్ష కోట్ల పెట్టుబడులు వస్తే, దానిలో రూ.25వేలకోట్ల వరకు కచ్చితంగా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో వివిధ పథకాలు, అభివృద్ధి పనులకు నియోజకవర్గానికి రూ.287.93 కోట్లు కేటాయింపులు జరిగాయని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతిరూపాయి సద్వినియోగంపై అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ప్రజల్లోని సందేహాలను నివృతి చేయగలరని ప్రత్తిపాటి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో కేటాయించే నిధులతో పాటు, ఇతరత్రా రాయితీలు, ప్రోత్సాహకాలు అదనంగా అందుతాయన్నారు. ప్రజలకు పైకి కనిపించే పథకాలతో పాటు, అంతర్లీనంగా వారికోసం వెచ్చించే నిధులు వేరేగా ఉంటాయన్నారు. మొత్తంగా ప్రభుత్వం రూపొందించిన 3.32 లక్షల బడ్జెట్ సమగ్ర స్వరూపంపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రజల ఆదాయం పెరిగితేనే కొనుగోలు శక్తి పెరిగి, వివిధ రూపాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందన్నారు. అమరావతి



నిర్మాణ పనుల ద్వారా కూడా ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని, 30వేల మంది కార్మికులు, యంత్రాల వినియోగం వల్ల వివిధ మార్గాల్లో లబ్ధి చేకూరుతుందన్నారు. సూపర్ -6 పథకాల అమలుపై అధికార యంత్రాంగం పూర్తి అవగాహనతో ఉంటేనే, ప్రజలకు స్పష్టత ఇవ్వగలరన్నారు. సదస్సులో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు ఇనగంటి జగదీష్, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మూడు మండలాల ఎంపీడీవో లు, సివిఏపీ మహ్మద్ అలీ, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు : ప్రత్తిపాటి

**రాష్ట్రానికి నిధుల కొరత ఉన్నా... ప్రజలకు సంక్షేమం..మౌలిక వసతుల కల్పనకు కొదవ లేదు**
**చుట్టూ సమస్యలుంటే ప్రజలు సంతోషంగా ఉండలేరు**
**రూ.34 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 04: చిలకలూరిపేట : ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అని, డెవలప్ మెంట్ అన్న పదం గుర్తుకొచ్చిన ప్రతిసారి తెలుగుప్రజలకు, దేశ రాజకీయాలకు ముందుగా స్ఫురించే వ్యక్తి చంద్రబాబు మాత్రమేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. శుక్రవారం ఆయన పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత నాదెండ్ల మండలం బుక్కాపురంలో రూ.12 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు, గొరిజవోలు ఎస్సీ కాలనీలో రూ.12 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డుకు, జంగాలపల్లి గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో చేపట్టిన కల్వర్టు నిర్మాణానికి ఆయా గ్రామాల ప్రజలతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో రోడ్డపై గుంతల్ని కూడా పూడ్పించుకోలేకపోయామన్న వేదన ప్రజలకు ఉండేదని, నేడు మాకు, మా గ్రామానికి ఇది కావాలి.. అని అడగడమే ఆలస్యం చకచకా పనులు పూర్తవుతున్నాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. తాము కోరే అభివృద్ధి పనులతో పాటు. కోరకుండానే సంక్షేమ పథకాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు తమ విశ్వాసం ఉంచాలన్నారు. తమ చుట్టూ సమస్యలు, ఇబ్బందులుంటే ప్రజలు సంతోషంగా ఉండలేరని, ఈ వాస్తవం గ్రహించే కూటమిప్రభుత్వం ముందుచూపుతో పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ,



కామినేని సాయిబాబు, దగ్గుమల్లి సాంబశివరావు, టీడీపీ బుక్కాపురం నేతలు పార్టీ ప్రెసిడెంట్ సుజాత రావు, ఆంజనేయులు, రామారావు, సుభాని, గెరా అశోక్, గురిజవోలు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పోపూరి మస్తాన్ రావు, స్వాములు, వేముల నాగేశ్వరరావు, అదం, విజయ్, పుల్లయ్య, జంగాలపల్లి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ సౌరెడ్డి, లక్ష్మీ రెడ్డి, కొండలు, లుర్దు రెడ్డి, వెన్నం వెంకట రామిరెడ్డి, భవనం శ్రీనివాస రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి రానీయకుండా చెరువులు నింపాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదేశం







నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 04 రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలోని ఏ వార్డులోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడటమే మన ప్రాధాన్యత అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. పట్టణ ప్రజల అవసరాల నిమిత్తం ముందస్తు చర్యగా చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని ఆయన అధికారులను ఆదేశించారు. శనివారం నాడు ఎమ్మెల్యే మున్సిపల్ డి.ఈ తో కలిసి నగరికల్లు సమీపంలోని నకరికల్లు చెరువును మరియు శాంతి నగర్ వద్ద ఉన్న చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు మరియు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కూడా పరిశీలించడం జరిగింది. పూర్తిస్థాయిలో నీటి సామర్థ్యాన్ని నింపి ఆగస్టు వరకు రెండు పుట్ల నీటిని అందిస్తామని తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరిగేలోపే పట్టణానికి నీటిని అందించే ప్రధాన వనరులైన చెరువులను నింపడం ద్వారా ప్రజలకు నీటి కష్టాలు తప్పించవచ్చని పేర్కొన్నారు. ఎక్కడా సాంకేతిక లోపాలు తలెత్తకుండా,పంపింగ్ వ్యవస్థను సిద్ధం చేసి నీటి నిల్వలను పెంచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ డి.ఈ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవి, మడక ప్రసాద్, వేముల పాండు మరియు ఇతర ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# యూత్ టైం బ్యాంక్ సేవలో ఎస్ ఆర్ కె ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు....





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 04. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ ఐఏఎస్ గారు ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన యూత్ టైం బ్యాంక్ సేవలను సేవలలో ఎస్ ఆర్ కే ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గత మూడు రోజులుగా ప్రతిరోజు 50 మంది చొప్పున ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు సేవలు అందిస్తున్నారని యువజన సర్వీసులు శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి మరియు ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. ఎస్ ఆర్ కె ఇంజనీరింగ్ లో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నాట్ మీ బట్ యు అనే మోటో తో ఆసుపత్రులకు వచ్చిన రోగులకు అద్భుతమైన సేవలు అందిస్తున్నారు. ఓపిడి ఆఫ్లైన్ మరియు ఆన్లైన్ నమోదు, క్యాజువాలిటీ సేవలు, డాక్టర్ను సంప్రదించుట, క్లినికల్ టెస్టులు చేయించుట, ఎక్స్రే, వార్డులు, ఎమర్జెన్సీ సేవలు మొదలగు సేవలను యూత్ టైం బ్యాంకు వాలంటీర్లు రోగులు కందిస్తున్నారు. అంతేకాకుండా యూత్ టైం బ్యాంకు యాప్ లో వారి టైం నమోదయ్యే విధంగా యాప్ వారి వివరాలను నమోదు చేసుకుంటున్నారు. సేవల పట్ల రోగులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు మరియు వాలంటీర్లు కు మంచి అవకాశం ఇచ్చిన కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీ షా కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇలాంటి సేవలను కొనసాగించవలసిందిగా విద్యార్థులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసులు శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి మరియు ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కొల్లేటి రమేష్, ఎస్ ఆర్ కె కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చిన్ని విద్యార్థులను పర్యవేక్షిస్తున్నారు. జిజిహెచ్ హెల్త్ ఇన్స్పెక్టర్ సోమరాజులు విద్యార్థులకి గ్లౌజు, మాస్క్, వాటర్, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు....

# మృత్యుపాశంగా పసుమర్రు మలుపు తహసీల్దార్ కారు ఢీకొని వ్యక్తి మృతి

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 04: చిలకలూరిపేట : మండలంలోని పసుమర్రు గ్రామ సమీప మలుపు వద్ద శనివారం ఘోర ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన పర్చూరు తహసీల్దార్ కారు, బైక్ను బలంగా ఢీకొనడంతో పసుమర్రుకు చెందిన మైల సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందారు. వారం వ్యవధిలోనే ఇదే మలుపు వద్ద ఇది మూడో ప్రమాదం కావడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్లే ఈ 'డెత్ జోన్'లో ప్రాణాలు పోతున్నాయని, వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





# డొక్కా మాణిక్య వరప్రసాదరావు ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు...

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్ 04, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబు జగజీవన్ రామ్, డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీమంత్రి. ఈరోజు 4-4-26 గుంటూరు, బస్టాండ్ ఆవరణలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలకు డొక్కా ముఖ్య అతిథిగా పాల్గొని జగజ్జీవన్ రావు యొక్క జీవిత విశేషాలను గుర్తు చేశారు.డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలో, చాంద్వా గ్రామంలో జన్మించి అంచలంచలగా రాజకీయ జీవితంలో ఎదిగారని గుర్తు చేశారు. జగజ్జీవన్ రామ్ తన రాజకీయ జీవితంలో1937 లో బీహార్ శాసనసభకు ఎన్నికై, మరణించే వరకు రాజకీయాల్లో క్రియాశీలకంగా పని చేశారని వారి సేవలను కొనియాడారు. నెహ్రూ, ఇందిరా గాంధీ వంటి ప్రధానుల మంత్రివర్గంలో కార్మిక,రక్షణ, వ్యవసాయ ఆహార శాఖలకు మంత్రిగా సమర్థవంతంగా పనిచేశారని డొక్కా తెలిపారు. ముఖ్యంగా 1971 లో యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన




కీలక పాత్ర పోషించారని తెలిపారు. దళితుల అభ్యున్నత కోసం వారు ఎంతో పాటు పడ్డారని డొక్కా గుర్తు చేశారు ఆల్ ఇండియా డి ప్రస్ట్ క్లాసెస్ లీగ్ ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారని తెలిపారు. జగజ్జీవన్ రావు ప్రజాస్వామ్య విలువలకు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్తని డొక్కా తెలిపారు. ఇప్పుడు యువత ప్రధానంగా జగజ్జీవన్ రామ్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తమ వంతు ప్రయత్నం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసీ ఆర్ఎం శరత్ బాబు, యూనియన్ నాయకులు కొండయ్య, హైకోర్టు న్యాయవాది కట్టవరపు రమేష్ , గుంటూరు డిపో 1 మేనేజర్ పాల్గొన్నారు...

# ఏఐ సమ్మిట్‌ను ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి: ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వైపు ఐటీ రంగం వేగంగా మారుతోందని ఆంధ్రప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దీనికి అనుగుణంగా మన మానవ వనరులకు తగిన శిక్షణ ఇవ్వడం చాలా అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. అమరావతి రీజియన్‌లో ఏఐ సమ్మిట్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. కృత్రిమ మేధపై అవగాహన పెంచేందుకు, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఏపీ ప్రభుత్వం, ఎస్‌టీపీఐ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కెరీర్ పట్ల స్పష్టత, టెక్నాలజీకి అనుగుణంగా స్కిల్స్ పెంచుకోవడంపై దిశానిర్దేశం చేశారు. సీఐడీ ముందుకు పాడి కౌశిక్ రెడ్డి.. విచారణ ప్రారంభం సీఎం పర్యటన.. ఆ ప్రాంత ప్రజల్లో చిగురిస్తున్న కొత్త ఆశలు..! జైలు నుంచే హరినాడార్ నామినేషన్ 9 మంది ఓటర్ల కోసం 150 కి.మీ వెళ్లాల్సిందే శశిథరూర్ కాన్వాయ్‌ని అడ్డుకున్న జనం.. సెక్యూరిటీ గార్డ్‌పై ద ఓటర్ల జాబితాలో పేరు చేరుస్తామంటూ 'లింక్'లు అమరావతిపై జగన్‌కు కక్ష, అసూయ పోలేదు: ఎంపీ అప్పలనాయుడు ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ూ×)లో వస్తున్న మార్పులు, భవిష్యత్ తరాలకు అందించాల్సిన శిక్షణపై ఈరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు అమరావతి, విజయవాడలో ఈ నాలుగో సదస్సును నిర్వహిస్తున్నాం.

# సమయానికి స్పందించి నాలుగు ప్రాణాలను కాపాడిన నరసరావుపేట రూరల్ ఎస్సై



నర్సరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 04: అప్పుల భారంతో ఆత్మహత్య యత్నం చేసిన కుటుంబాన్ని రక్షించిన నరసరావుపేట రూరల్ పోలీసులు పల్నాడు జిల్లా నరసరావుపేట పరిధిలో ఓ కుటుంబం ఆత్మహత్యకు యత్నించిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. అయితే, సమయానికి స్పందించిన నరసరావుపేట రూరల్ ఎస్సై అప్రమత్తతతో ఆ కుటుంబాన్ని కాపాడగలిగారు. మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలానికి చెందిన శ్రీపత్తి అమరేంద్ర (30), ఆయన భార్య త్రివేణి (22), పిల్లలు హర్షవర్ధన్ (5), ధరణి శ్రీ (3) అప్పుల భారంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై కుటుంబంగా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో దుర్గి నుండి సంతమాగులూరు ప్రాంతానికి చేరుకుని, తమ స్నేహితుడి వద్ద నుంచి కారు తీసుకుని ఆత్మహత్యకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ విషయాన్ని గమనించిన తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే నరసరావుపేట రూరల్ ఎస్సై ఆధ్వర్యంలోని పోలీస్ బృందం చురుకుగా స్పందించి, హైవేపై వెళ్తున్న ఆ కుటుంబాన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని సురక్షితంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి, కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీసులు ఆ కుటుంబానికి జీవితంలో ఇలాంటి తక్షణ నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదని, సమస్యలకు పరిష్కారాలు ఉంటాయని అవగాహన కల్పించారు. అనంతరం వారిని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసుల వేగవంతమైన చర్యలపై స్థానిక ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు వచ్చినప్పుడు ఆత్మహత్యే మార్గం కాదని, సహాయం కోరడం ద్వారా పరిష్కారం పొందవచ్చని పోలీసులు సూచించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ నాయకులు యడ్ల జగదీష్ గారి, మాతృమూర్తి యడ్ల మాధవి గారిని పరామర్శించిన:-మాజీ ఎమ్మెల్యే సింహాద్రి...

చల్లపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 4. చల్లపల్లి మండలం, చల్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ చల్లపల్లి మండలం గ్రామ సచివాలయాల కన్వీనర్ యడ్ల జగదీష్ గారి, మాతృమూర్తి యడ్ల మాధవి గారు, ఇటీవల అనారోగ్యం కారణంగా హాస్పిటల్ నందు చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు, ఈరోజు మధ్యాహ్నం చల్లపల్లిలోని వారి నివాసం వద్ద మాధవి గారిని పరామర్శించిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు, వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మోపిదేవి ద్వారకానాథ్, అవనిగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ హర్షద్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు మత్తి రాంబాబు, గరికపాటి వెంకట కృష్ణారావు, మెండు వీరబాబు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారూ



# శాంతియే క్రీస్తు మార్గంప్రతిఒక్కరికీ క్రీస్తు త్యాగం ఆచరణీయం...ఎమ్మెల్యే నసీర్..





గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 04, శాంతియే క్రీస్తు సందేశమని, ప్రతి ఒక్కరూ ఆచరించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శనివారం గుంటూరులో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీలో ఈస్ట్ ఎమ్మెల్యే గళ్లా మాధవితో కలిసి ఎమ్మెల్యే నసీర్ తోపాలు వందలాది మంది క్రైస్తవులు, పాస్టర్లు, చర్చ్ నాయకులు, యువత, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. యేసుక్రీస్తు ప్రేమను ప్రతిబింబించే సందేశాలతో ప్లకార్డులు, జెండాలు పట్టుకుని భజనలు చేస్తూ నగరంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ శాంతి, దేశాభివృద్ధి, ప్రజల ఆరోగ్యం కోసం ప్రార్థనలు చేశారు. రన్ ఫర్ జీసస్ ప్రతి ఏటా నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమమని, యేసుక్రీస్తు శిలువ వేయబడిన సందర్భం, పునరుత్థానం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడమే దీని ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రతి మనిషి ప్రేమతత్వంతో మెలగాలని సూచించారు. స్నేహితులను మాత్రమే కాకుండా శత్రువులనూ ప్రేమించాలని ఏసు జీవితం తెలియజేస్తుందని చెప్పారు. పొరుగు వారిని నీలాగే ప్రేమించాలని అనే తత్వాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. యేసు క్రీస్తు శిలువపై ఉన్నప్పటికీ, తనను బాధించిన వారిని క్షమించారని, ఇదే విధంగా మనమూ మెలగాలని సూచించారు. పేదలు, బలహీనులు, బాధలో ఉన్నవారిని సహాయం చేయాలని క్రీస్తు మార్గం ద్వారా తెలుస్తోందని అన్నారు. శాంతి, సమాధానమే క్రీస్తు మార్గమని, ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు....

# పల్నాడు జిల్లాలో ఘోర ప్రమాదం.. లారీ కింద పడి దంపతుల మృతి

సత్తెనపల్లి, పెన్ పవర్, ఏప్రిల్, 04: నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ఎంతోమంది అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులు ఎన్నిసార్లు చెబుతున్నా.. వాహనదారులు వినిపించు కోవడం లేదు. ఏపీలో రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మరణించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. పట్టణంలోని తాలూకా సెంటర్ వద్ద బైక్ అదుపు తప్పి లారీ కిందపడటంతో వృద్ధ దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. సీఐడీ ముందుకు పాడి కౌశిక్ రెడ్డి.. విచారణ ప్రారంభంపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిరంగిపురం మండలం వేమవరం గ్రామానికి చెందిన అంజయ్య(63), కోటేశ్వరమ్మ(60) దంపతులు ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు బైక్ పై పిడుగురాళ్ల వైపు బయలుదేరారు. సత్తెనపల్లిలోని తాలూకా సెంటర్ వద్దకు చేరుకోగానే బైక్ ఒక్కసారిగా అదుపు తప్పింది. ఆ సమయంలో పక్కనే వెళ్తున్న లారీ కిందకు బైక్ దూసుకుపోవడంతో, లారీ చక్రాలు వారిపై నుంచి వెళ్లాయి. తీవ్ర గాయాల పాలైన అంజయ్య, కోటేశ్వరమ్మలు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.


01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

'ఐదు రోజులకు'

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి'

93948 55244

షరతులు వర్తిస్తాయి


# అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం -- నందిగామలో కూటమి నేతల సంబరాలు



ఎన్‌టిఆర్ : పెన్ పవర్, ఏప్రిల్, 04, అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడంపై నందిగామ నియోజకవర్గంలో కూటమి నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం వద్ద భారీగా బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ... అమరావతి కోసం సంవత్సరాలుగా పోరాటం చేసిన రాజధాని రైతులు, మహిళల త్యాగాలు వఌథా కాలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడికి, ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పార్లమెంట్ సభ్యులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి కఌతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, పట్టుదలతో అమరావతి అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని, త్వరలోనే ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందోత్సాహాలతో ఈ విజయాన్ని జరుపుకున్నారు.

# బ్రిడ్జి కోర్స్ అమలు విధానాన్ని పరిశీలించిన డిఈఓ



మచిలీపట్నం రూరల్ (కృష్ణా) : పెన్ పవర్, ఏప్రిల్, 03: విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు మరింత పెంపొందించే ఆధునిక బోధనా విధానాలు అవలంబించాలని కఌష్ణాజిల్లా విద్యా శాఖాధికారి యు వి సుబ్బారావు అధికారులకు సూచించారు. శనివారం మచిలీపట్నం మండలం కరగ్రహారం లోని కాంబిల్ పేట జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాల పరిధిలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల ఇళ్లకు మండల విద్యాశాఖ అధికారులు ఎం వి ఎస్ డి ప్రసాద్, వై ఎస్ ఆర్ కె గురుప్రసాద్, ఉపాధ్యాయులతో కలిసి ఆయన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువుపై ఆసక్తి, అభ్యాస స్థాయి, 10 వ తరగతి పాఠ్యాం శాలపై అవగాహన వంటి అంశాలపై చర్చిస్తూ, వారికి ప్రోత్సాహాన్ని అందించారు. బ్రిడ్జి కోర్స్ అమలు విధానాన్ని సమగ్రంగా పరిశీలించి, విద్యార్థుల నేర్చుకునే లోటుపాట్లను పూరించేందుకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. అలాగే పాఠశాలలో అమలవుతున్న ం-ఖరేచీ ప్రోగ్రామ్‌పై ం-ఖరేచీ వాలంటీర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి, కార్యక్రమం అమలు తీరు, విద్యార్థుల పురోగతి, బోధన పద్ధతులపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలు మరింత పెంపొందించేందుకు ఆధునిక బోధన విధానాలు అవలంబించాలనీ, ప్రతి విద్యార్థికి వ్యక్తిగత శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు మరియు వాలంటర్ లకు సూచించారు. ఇంకా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని, రెగ్యులర్ మానిటరింగ్ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని అధికారులను ఆదేశించారు.

# మంగళగిరిలో అధునాతన రక్త స్క్రీనింగ్ వ్యవస్థ ప్రారంభం



మంగళగిరి : పెన్ పవర్, ఏప్రిల్, 04: రక్త మార్పిడి భద్రతను మెరుగుపరచేందుకు ఎయిమ్స్ మంగళగిరి న్యూక్లిక్ యాసిడ్ యాంప్లిఫికేషన్ టెస్టింగ్ మరియు ఆటోమేటెడ్ స్క్రీనింగ్ వ్యవస్థలను ప్రారంభించింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. అహంతేమ్ శాంతా సింగ్ ఈ సదుపాయాలను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డా. రాజశేఖర్ మోహన్, డిప్యూటీ డైరెక్టర్ కల్నల్ శశికాంత్ తుమ్మ, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ విభాగాధిపతి డా. ఐ.ఎస్. చైతన్య కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. అనిలా మణి పాల్గొన్నారు. రూ. 1.73 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన హెచ్ ఐవి, హెపటైటిస్ బి, సి వంటి ఇన్ఫెక్షన్లను ముందుగానే గుర్తించవచ్చు. ఆటోమేటెడ్ స్క్రీనింగ్ వల్ల పరీక్ష ఫలితాలు 5--8 గంటల బదులు కేవలం 30 నిమిషాల్లో లభిస్తున్నాయి. ఈ సదుపాయంతో రక్తమార్పిడి మరింత సురక్షితంగా మారడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వేగంగా రక్తంఅందించవచ్చునిఅధికారులుతెలిపారు. దక్షిణ భారత ఎయిమ్స్‌లలో ఈ సదుపాయం ఏర్పాటు చేసిన తొలి సంస్థగా మంగళగిరి నిలిచింది అని ఆయన అన్నారు.

# గోతిలో పడిన వ్యవసాయ కూలీల ట్రాక్టర్



ప్రత్తిపాడు : పెన్ పవర్, ఏప్రిల్, 04: మండలంలోని వంగిపురం గ్రామ పరిధిలో శనివారం ఉదయం జరిగిన ఒక ప్రమాదంలో మిరప కోతకు వెళుతున్న వ్యవసాయ కూలీలు గాయపడ్డారు. గ్రామస్తులు మరియు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయపాడు -- వంగిపురం గ్రామాల మధ్య గల పొలిమేర డొంక రోడ్డులో మల్లయ పాలెంకు చెందిన ఒక రైతు పొలంలో మిరప కోత పనుల కోసం 25 మంది కూలీలు ట్రాక్టర్ ట్రక్కులో బయలుదేరారు. ప్రయాణ మధ్యలో రోడ్డుపై ఉన్న ఒక పెద్ద గోతిలో ట్రాక్టర్ వెనుక చక్రం పడటంతో ఒక్కసారిగా వాహనం పక్కకు ఒరిగిపోయింది. ఈ క్రమంలో ట్రక్కులో ఉన్న కూలీలందరూ ఒకరిపై ఒకరు పడటంతో పలువురు తీవ్రంగా గాయ పడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానిక గ్రామస్తులు అప్రమత్తమై, వెంటనే వంగిపురం సర్పంచ్ కారులో క్షతగాత్రులను ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి (జఎజ) తరలించారు. ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో వైద్య బృందం వెంటనే బాధితులకు అత్యవసర చికిత్స అందించారు. మొత్తం 6గురికి మాత్రమే గాయాలు ఎటువంటి ప్రాణాపాయం లేదని, ప్రస్తుతం అందరికీ అవసరమైన వైద్య సేవలు అందుతున్నాయని వైద్యులు వెల్లడించారు. పొలిమేర డొంక రోడ్లు అధ్వానంగా ఉండటం వల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారు: మంత్రి కొల్లు రవీంద్ర



కృష్ణా జిల్లా, పెన్ పవర్, ఏప్రిల్, 04: పెనమలూరు ప్రాంతంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి కొల్లు రవీంద్ర ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి టీచర్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో లావు బియ్యంతో భోజనం వడ్డించేవారని, ప్రస్తుతం సన్న బియ్యంతో మంచి భోజనం పెడుతున్నారని మంత్రికి విద్యార్థులు చెప్పారు. ఆ తర్వాత విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. సీఎం పర్యటన.. ఆ ప్రాంత ప్రజల్లో చిగురిస్తున్న కొత్త ఆశలు..! అమరావతిపై జగన్‌కు కక్ష, అసూయ పోలేదు: ఎంపీ అప్పలనాయుడు

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు చాలా సంతృప్తిగా ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సన్న బియ్యంతో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఆకుకూరలు, పప్పు కూరలు ఏ రోజు ఏమి వడ్డించాలో ఓ షెడ్యూల్ ప్రకారం భోజనం అందిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు భోజనంతో పాటు ఒక గుడ్డు కూడా విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం, రేషన్ బియ్యంతో భోజనం పెట్టి విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకున్నారని విమర్శించారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా భోజనాలు పెడుతున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సుమారు 2500 పాఠశాలలకు మోడల్ కిచెన్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ పథకానికి మాత్రమే 2162 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ప్యూరిఫైడ్ మంచినీరు కూడా అందిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని కుట్రలు చేస్తున్నాయని మంత్రి ఆరోపించారు. పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించి విద్యార్థుల స్థితిగతులను తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీతో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

విద్యార్థుల సంఖ్య పెరిగింది: ఎమ్మెల్యే

విద్యాశాఖపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గతంతో పోలిస్తే మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య 100 శాతం పెరిగిందని చెప్పారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి విద్యార్థులతో భోజనం చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

# ఎట్టకేలకు తీరిన సిక్కోలు వాసుల కల

**శ్రీకాకుళం ఏప్రిల్ 4, పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లావాసుల చిరకాల కోరిక నెరవేరింది. శ్రీకాకుళం జిల్లాలోని పలాస ఇచ్ఛాపురం సెక్షన్‌లోని ఏడు రైల్వే స్టేషన్‌లను..ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లోని విశాఖపట్నం డివిజన్‌కు మార్చారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ఒడిశాలోని ఖుర్దా డివిజన్‌లో ఉన్న పలాస-ఇచ్ఛాపురం సెక్షన్ తాజాగా విశాఖ డివిజన్ పరిధిలోకి మార్చేశారు. ఈ మేరకు రైల్వే బోర్డు నిర్ణయం తీసుకోగా.. దక్షిణ కోస్తా, తూర్పు కోస్తా జోన్ జనరల్ మేనేజర్లకు ఉత్తర్వులు అందాయి. దీనిపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కీలక ప్రకటన చేశారు.. ఏడు రైల్వే స్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి వచ్చినట్లు తెలిపారు.శ్రీకాకుళం జిల్లాలోని పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను.. ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు. 2019లో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించినప్పటి నుంచి తాను ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లానని.. ఎట్టకేలకు ఏడు రైల్వేస్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది శ్రీకాకుళం ప్రజల చిరకాల కోరికని.. మొత్తానికి నెరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు.ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు మార్చిన ఆ 7 రైల్వే స్టేషన్‌లు ఇలా ఉన్నాయి. పలాస, సుమ్మా దేవి, మందస రోడ్, బారువ, సోంపేట, జాడుపూడి, ఇచ్ఛాపురం స్టేషన్లను.. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి రావడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు శ్రీకాకుళం ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.మరోవైపు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదిపై నేరడి బ్యారేజి నిర్మాణంకు అనుకూలంగా ట్రిబ్యునల్ తీర్పు ఇవ్వడం.. అందుకు అనుగుణంగా కేంద్ర జలశక్తి శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు. రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశంపై ఈ సమస్య పరిష్కారం కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో, కేంద్ర మంత్రులతో సమస్యను చర్చిస్తూ.. చివరికి పరిష్కారం సాధించుకున్నామన్నారు. నేరడి బ్యారేజి నిర్మాణంతో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా మరింత సస్యశ్యామలం అవుతుందని విశ్వసిస్తున్నానని.. ఈ విజయంలో తోడ్పాటు అందించిన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పోరాటానికి సరైన కార్యాచరణతో పరిష్కారం దిశగా నడిపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి శ్రీకాకుళం రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

**అద్దె కార్యాలయం రెడీ**

విశాఖ రైల్వే జోన్ పరిధిలో మార్పులు చేసింది. గత కొంతకాలంగా వస్తున్న డిమాండ్లకు అనుగుణంగా నిర్ణయం వెల్లడించింది. శ్రీకాకుళం జిల్లా పలాస- ఇచ్ఛాపురం మధ్య ఏడూ రైల్వే స్టేషన్లను విశాఖ రైల్వే జోన్ లో చేర్చింది. కొత్తగా ఏర్పడిన విశాఖ డివిజన్లో సైతం కలిపింది. ఈ నిర్ణయంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఇచ్ఛాపురం నుంచి పలాస మధ్య ఉన్న 7 రైల్వే స్టేషన్లు ఇకనుంచి సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి రానున్నాయి.. మొన్ననే విశాఖ రైల్వే జోన్ తో పాటు విశాఖ డివిజన్ ఏర్పాటు చేసింది రైల్వే శాఖ. ఈస్ట్ కోస్ట్ పరిధిలో ఉన్న చాలా స్టేషనులను విశాఖ జోన్ లో చేర్చింది. కానీ పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లోనే ఉంచేసింది.మరోవైపు విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అయితే శాశ్వత భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మరోవైపు ఓ ప్రైవేటు భవనంలో కార్యాలయానికి సంబంధించి కార్యకలాపాలు మొదలు పెట్టాలని నిర్ణయించుకుంది రైల్వే శాఖ. విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ను నాలుగు డివిజన్ల తో ఏర్పాటు చేశారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్, విశాఖ డివిజన్లుగా విభజించారు. ఎప్పటినుంచో ఉన్న వాల్తేరు డివిజన్ ను రెండుగా విభజించారు. ఒక భాగాన్ని విశాఖ డివిజన్ గా చేశారు. మరో భాగాన్ని ఒడిస్సాలోని రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ రైల్వే డివిజన్ పరిధిలోకి శ్రీకాకుళం జిల్లాలో

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మంత్రలయానికి మంచి రోజులు

**కర్నూలు, ఏప్రిల్ 4, పెన్ పవర్:** కర్నూలు జిల్లా మంత్రాలయానికి బైపాస్ రోడ్డుకు సంబంధించి తొలి అడుగు పడింది. కొత్త బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.59 కోట్లతో మంత్రాలయానికి బైపాస్‌ను రెండు లైన్లుగా నిర్మిస్తున్నారు. ఈ బైపాస్ అందుబాటులోకి వస్తే మంత్రాలయానికి ట్రాఫిక్ కష్టాలు తీరినట్లే. నిత్యం మంత్రాలయానికి భక్తులు తరలివస్తుంటారు.. ఈ క్రమంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ప్రభుత్వం బైపాస్ రోడ్డు కోసం నిధులు విడుదల చేసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైవేలు, స్టేట్ హైవేలతో పాటుగా అవసరమైన చోట్ల రోడ్లను విస్తరిస్తున్నారు. అలాగే కొన్ని నగరాలకు, పట్టణాలకు బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నారు. రాయలసీమలో కూడా రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇటీవల మంత్రాలయం బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదలైన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మంత్రాలయం బైపాస్ నిర్మాణానికి తొలి అడుగు పడింది. మంత్రాలయం బైపాస్‌కు శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు స్థానిక నేతలతో కలిసి భూమిపూజ నిర్వహించారు. రూ.59 కోట్లతో నిర్మించే ఈ రెండు లైన్ల బైపాస్ నిర్మాణం పూర్తయితే మంత్రాలయానికి ట్రాఫిక్ చిక్కులు తొలగిపోతాయంటున్నారు.కర్నూలు జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి కొలువై ఉన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి నిత్యం దేశ, విదేశాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, సినీ, రాజకీయ, వ్యాపారంగాల నుంచి ప్రముఖులు వస్తుంటారు. వీరితో పాటుగా నిత్యం భక్తులు మంత్రాలయం వస్తుండటంతో వాహనాల రద్దీ కూడా పెరిగింది. మంత్రాలయం వచ్చే భక్తులకు తోడు స్థానికుల వాహనాలతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 167వ నంబర్ జాతీయ రహదారి మంత్రాలయం మధ్య నుంచి వెళుతుండంతో ట్రాఫిక్ రద్దీ కనిపిస్తోంది.. భక్తులు కూడా ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంపై శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఫోకస్ పెట్టారు.శ్రీమఠం పీఠాధిపతి, ప్రజా ప్రతినిధులు మంత్రాలయానికి బైపాస్ రోడ్డు కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. బైపాస్ రోడ్డు నిర్మిస్తే ట్రాఫిక్ సమస్యల నుంచి రిలీఫ్ దక్కుతుందని వివరించారు. ఈ మేరకు కల్లుదేవకుంట- చెట్నేపల్లి మధ్య 4 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. బైపాస్ నిర్మించేందుకు మొత్తం రూ.59 కోట్లతో నిధులు కూడా విడుదల కాగా.. బైపాస్ కోసం భూమిని సేకరించి భూమిపూజ చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ రాఘవేంద్ర రెడ్డి. మంత్రాలయం క్షేత్ర అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు.

## తెగేవరకు లాగుతున్న అరవ

**కడప, ఏప్రిల్ 4, పెన్ పవర్:** జనసేన అంటేనే ఒక భరోసా.. ఒక ప్రశ్న!. సమాజంలోని అబలలు, ఆర్తుల పక్షాన పోరాడతామని ప్రతిన బూనిన పార్టీ. అందుకే.. అనంతపురం నుంచి అనకాపల్లి వరకు జనసేనపై ప్రజలకు గట్టి నమ్మకం.. పవన్ వస్తున్నాడంటే.. తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించే వారు లక్షల్లో ఉన్నారు. అలాంటి ఇమేజ్ సంపాయించుకున్న జనసేనాని, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్.. కొందరు చేస్తున్న పనుల కారణంగా.. పరువు పోగొట్టుకునే పరిస్థితి వస్తోందని..ఆయన అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ ఉద్యోగినిని లోబరుచుకుని.. ఐదు సార్లు అబార్షన్ చేయించారన్న ఆరోపణలు ఉన్నాయి. స్వయంగా బాధితురాలే.. మీడియాముందుకువ చ్చి విషయం చెప్పింది. దీనిపై జనసేన అధినేత విచారణ కమిటీ వేశారు. కానీ.. ఏం తేల్చారో.. ఇప్పటికీ తెలియదు. పోనీ.. అది అరవ శ్రీధర్ వ్యక్తిగత వ్యవహారమని పేర్కొన్నా.. మరి ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నేపథ్యంలో మరింత బాధ్యతగా ఉండాలనైనా సూచించాలి. చిలికి చిలికి గాలివానగా మారినట్టు.. తాజాగా బాధితురాలిని.. నడిరోడ్డుపై.. అరవ శ్రీధర్ సమక్షంలోనే.. ఆయన ప్రధాన అనుచరుడు తాతంశెట్టి నాగేంద్ర.. పోలీసుల నుంచి లాఠీని లాక్కు ని మరీ చితకబాదడం.. బాధితురాలి వ్యక్తిగత వ్యవహారం అనాలా.. లేక.. అరవ శ్రీధర్ వ్యక్తిగత వ్యవహారం అనాలా? అనేది ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఎదురవుతున్న సమస్య. పూలు కొన్నుకు నేందుకు వచ్చిన బాధితురాలిని గమనించిన ఎమ్మెల్యే వర్గం.. ఆమెను ఉరికించి ఉరికించి చితక్కొట్టడం .. సంచలనంగా మారింది. అక్కడే ఉన్న పోలీసులు(తమ చేతిలో లాఠీని లాక్కున్నా చోద్యం చూశారు)కానీ.. కారులో కూర్చుకున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కానీ.. ఈ దారుణాన్ని ఆపలేదు. ఇదేసమయంలో బాధితురాలి లాయర్‌ను కూడా చితక్కొట్టి .. ఊరి నుంచి పొమ్మన్నారు. అయితే.. వాస్తవానికి ఈ సమస్య అరవ శ్రీధర్ వ్యక్తిగత మని అనుకున్నా.. అంతిమంగా పార్టీపైనే మచ్చలు , మరకలు పడుతున్నాయి. ఇకనైనా ఈ ఎపిసోడ్‌కు ముగింపు పలకకపోతే.. అది జనసేనపై వ్యతిరేక ప్రచారాన్ని తీసుకువస్తుంది.. పార్టీ పరువుకు కూడా భంగం కలిగిస్తుందనడంలో సందేహం లేదని అంటున్నారు పరిశీలకులు

# అమరావతి అసలు చాలెంజ్ మొదలు

**విజయవాడ, ఏప్రిల్ 4, పెన్ పవర్:** అమరావతి రాజధాని అంశంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకువచ్చాయి. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందడంతో ఈ రాజధానికి చట్టబద్ధత లభించిందనే భావన బలపడింది. దీంతో ఇప్పటివరకు ఉన్న అనుమానాలు, సందేహాలు చాలా వరకు తొలగిపోయాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లు అమరావతిని ఇక ఎవ్వరూ మార్చలేరనే నమ్మకం ప్రజల్లో పెరుగుతోంది. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ నిర్ణయాన్ని మార్చడం సులభం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇప్పటి నుంచి అసలు సవాలు అభివృద్ధి దిశగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం మీద భారీ బాధ్యత ఉంది. అమరావతి కోసం ఇప్పటికే వేలాది ఎకరాలు సేకరించబడ్డాయి. ఇప్పుడు ఆ భూముల్లో ప్రణాళికాబద్ధంగా నిర్మాణాలు చేపట్టాలి. ప్రభుత్వ పరంగా సచివాలయం , అసెంబ్లీ, హైకోర్టు భవనాలతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలకు నివాస సముదాయాలు నిర్మించాల్సి ఉంది. ఇవి ప్రారంభమైతే పరిపాలన క్రమంగా అమరావతికి మారే అవకాశం ఉంటుంది.అయితే అభివృద్ధి పూర్తిగా ప్రభుత్వంతోనే సాధ్యం కాదు. ప్రైవేట్ రంగం కూడా కీలక పాత్ర పోషించాలి. వారికి కేటాయించిన భూముల్లో వేగంగా నిర్మాణాలు జరిగితేనే నగరానికి నిజమైన రూపం వస్తుంది. వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, పరిశ్రమలు ఏర్పడితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఈ విధంగా జనసంచారం పెరిగితే అమరావతి ఒక జీవంతో నిండిన నగరంగా మారుతుంది.ఒక నగరం ఎదగాలంటే ఫ్లోటింగ్ పాపులేషన్ ( చాలా ముఖ్యం. ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు, విద్యా సౌకర్యాలు ఉన్నచోటే ప్రజలు చేరతారు. అందుకే పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, విశ్వవిద్యాలయాలు వంటి సంస్థలను ఆకర్షించడం అవసరం. ఇది ఒక్కరోజులో జరిగే పని కాదు. దీర్ఘకాలిక ప్రణాళికతో



క్రమంగా ముందుకు వెళ్లాలి. పాలకుల చిత్తశుద్ధి, పట్టుదల ఈ విషయంలో చాలా కీలకం.రైతులకు ఇచ్చే రిటర్న్ ప్లాట్లు కూడా అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వారు తమ భూముల్లో నిర్మాణాలు ప్రారంభిస్తే ప్రాంతంలో చురుకుదనం పెరుగుతుంది. అలాగే అధికారులు, ఉద్యోగులు అక్కడే నివసించేలా ప్రోత్సహిస్తే నగరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. ప్రభుత్వం సరైన ప్రోత్సాహాలు, సౌకర్యాలు అందిస్తే ఈ ప్రక్రియ వేగవంతమవుతుంది.రాజకీయంగా చూస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తమ అభిప్రాయాన్ని ఇప్పటికే వెల్లడించింది. అమరావతికి వ్యతిరేకం కాదని చెబుతూ, అభివృద్ధి ఖర్చులపై సందేహాలు వ్యక్తం చేసింది. అయితే ఈ అంశంపై ప్రజలు ఇప్పటికే 2024 ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. భవిష్యత్తులో వారి అభిప్రాయం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది.ఇప్పుడు అందరి దృష్టి కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపైనే ఉంది. అమరావతిని విజయవంతంగా అభివృద్ధి చేస్తే చంద్రబాబు నాయుడు చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించే అవకాశం ఉంది.

ఈ అవకాశం ప్రతి నాయకుడికి రాదు. అందుకే ఈ బాధ్యతను ఎలా నిర్వర్తిస్తారన్నది కీలకం. మొత్తంగా చూస్తే అమరావతి భవిష్యత్తు ఇప్పుడు కార్యాచరణపై ఆధారపడి ఉంది. సరైన దిశలో అడుగులు వేస్తే ఇది దేశంలోనే ఒక మోడల్ క్యాపిటల్‌గా నిలవొచ్చు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడు ఈ అభివృద్ధిని ఆసక్తిగా గమనిస్తున్నాడనే విషయం గుర్తుంచుకోవాలి.

# సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న జగన్

**విజయవాడ, ఏప్రిల్ 4, పెన్ పవర్:** ప్రస్తుతం రాజకీయంగా ఆత్మరక్షణలో పడటమే కాకుండా వరుస తప్పిదాలతో సెల్ఫ్ గోల్స్ వేసుకుంటోంది. అమరావతి రాజధాని అంశం మొదలుకొని తాజా మత మార్పిడి వ్యవహారాల వరకు ప్రతి నిర్ణయం పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు సైతం నాయకత్వ ధోరణి చూసి అయోమయానికి గురవుతున్నారు.రాజధాని అమరావతికి పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత లభిస్తున్న తరుణంలో వైసీపీ అనుసరించిన తీరు ఆ పార్టీకి తీరని నష్టం చేకూర్చింది. ఒకవైపు వికేంద్రీకరణ అంటూనే, మరోవైపు రాజ్యాంగబద్ధంగా జరుగుతున్న ప్రక్రియను అడ్డుకోలేక సభ నుంచి వాకౌట్ చేయడం ద్వారా ఓటమిని అంగీకరించినట్లయింది. ఈ పరిణామం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోనూ పార్టీ పట్ల నమ్మకాన్ని తగ్గించింది. రాజధాని విషయంలో స్పష్టమైన వైఖరి లేకపోవడం వల్ల అటు ప్రజలు, ఇటు క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలో ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి మార్చిన ఉదంతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. హిందూ ఓటు బ్యాంకును ఆకట్టుకోవాలనే తాపత్రయంతో చేసిన ఈ పని వికటించేలా కనిపిస్తోంది. నిజానికి రాష్ట్రంలో క్రైస్తవ మతంలోకి మారిన వారిని తిరిగి హిందూత్వంలోకి తీసుకురావాలనే డిమాండ్లు ఎక్కువగా ఉన్నాయి. కానీ వాటిని పట్టించుకోకుండా, ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే ముస్లింలను మత మార్పిడి




అంశంలోకి లాగడం చర్చనీయాంశమైంది.వైసీపీ ఆవిర్భావం నుండి ముస్లింలు ఆ పార్టీకి బలమైన అండగా నిలుస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు భూమన కరుణాకర్ రెడ్డి నేరుగా ఒక ముస్లిం కుటుంబాన్ని మతం మార్చి దానిని గొప్పగా ప్రచారం చేసుకోవడం ఆ వర్గంలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. మైనారిటీల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ చర్య వల్ల రాబోయే రోజుల్లో ఆ ఓటు బ్యాంకు పార్టీకి దూరం అయ్యే ప్రమాదం ఉంది. సొంత పార్టీ నేతలే ఈ వ్యవహారంపై లోలోపల మదనపడుతున్నారు.పార్టీ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల క్షేత్రస్థాయిలో సమాధానం చెప్పుకోలేక వైసీపీ కార్యకర్తలు సతమతమవుతున్నారు. ఒక సమస్యను పరిష్కరించబోయి మరో కొత్త సమస్యను సృష్టించుకోవడం నాయకత్వ లోపంగా కనిపిస్తోంది. హిందూత్వ కార్డు వాడాలా లేక మైనారిటీలను కాపాడుకోవాలా అనే సందిగ్ధంలో పార్టీ కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి గందరగోళ పరిస్థితుల వల్ల పార్టీ కేడర్ మానసికంగా కుంగిపోతోంది. రాజకీయాల్లో ఏ నిర్ణయమైనా ఆచితూచి తీసుకోవాలి. కానీ వైసీపీ మాత్రం వరుసగా వివాదాస్పద అంశాలను నెత్తిన వేసుకుంటోంది. అమరావతి విషయంలో ప్రజల నాడిని పట్టుకోలేకపోవడం, మతపరమైన అంశాల్లో అనవసర జోక్యం చేసుకోవడం వల్ల పార్టీ పునాదులు కదులుతున్నాయి. తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే రాజకీయంగా కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశం ఉంది.

